# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 328 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 6 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## తప్పులను ప్రశ్నించినందుకే

# సస్పెండ్ చేశారు



### బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం
### రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు
### బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న

**హైదరాబాద్, మార్చి 5 (ప్రభాత ఉదయం):** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉ ఒడకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని

..మిగతా 2లో



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సీపీఐ బృందం

**హైదరాబాద్, మార్చి 5 (ప్రభాత ఉదయం):** సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.

# 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

### నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..
### నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న
### సీఎం రేవంత్: మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 5 (ప్రభాత ఉదయం):** నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉ చిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను

..మిగతా 2లో



## టన్నెల్ ప్రమాదం

# దురదృష్టకరం

### చురుకుగా సహాయక చర్యలు
### కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు
### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**నల్లగొండ, మార్చి 5 (ప్రభాత ఉదయం):** నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు

..మిగతా 2లో

## బీఆర్ఎస్ చేసిన మంచి పనులు

# కప్పిపుచ్చే ప్రయత్నం

### బీఆర్ఎస్‌పై కక్షను రైతులను మీద చూపించొద్దు
### కాంగ్రెస్ నాయకులు కళ్లున్న కబోదులు
### కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని: తన్నీరు హరీశ్‌రావు

**సిద్దిపేట, మార్చి 5 (ప్రభాత ఉదయం):** బీఆర్ఎస్ చేసిన మంచిపనులను కాంగ్రెస్ పార్టీ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా చెరపేసే ప్రయత్నాలు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని దుయ్యబట్టారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే

..మిగతా 2లో



# బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

### ఏఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
### సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి 5 (ప్రభాత ఉదయం):** ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్

..మిగతా 2లో



## అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే

# చర్యలు తీసుకోరా?

### కాంగ్రెస్ పార్టీపై సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి 5 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్

..మిగతా 2లో





# తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

మొదటి పేజీ తరువాయి...

వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

# 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వరాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

మొదటి పేజీ తరువాయి...



చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు.కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమికి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా?

మొదటి పేజీ తరువాయి...

పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంఘం తెలిపింది.

# బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

మొదటి పేజీ తరువాయి...



గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.

# అత్తాపూర్‌లో సందడి చేసిన టాలీవుడ్ సినీ నటి నిధి అగర్వాల్

## అత్తాపూర్‌లో ఆర్ఎస్ బ్రదర్స్ 13వ షోరూమ్ ప్రారంభం



అత్తాపూర్‌లో ఆర్ యస్ బ్రదర్స్ షో రూంను ప్రారంభిస్తున్న సినీ నటి నిధి అగర్వాల్

రాజేంద్రనగర్,మార్చి 5 (ప్రభాత ఉదయం): హరిహర వీరమల్లు,ది రాజా సాబ్ సినిమాల హీరోయిన్ నిధి అగర్వాల్ అత్తాపూర్ లో సందడి చేసింది.అత్తాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ బ్రదర్స్ 13వ షోరూమ్‌ను సినీనటి నిధి అగర్వాల్ ప్రారంభించారు.ఆర్ఎస్ బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..." ఆర్.ఎస్.బ్రదర్స్ ఎల్లప్పుడూ ఫ్యాషన్లో విశ్వసనీయత కలిగి, అత్యుత్తమ ధరలకు వైవిధ్యభరిత మైన వస్త్రాలను అందిస్తోందని అన్నారు.ముఖ్యంగా వివాహ వేడుకలు,రంజాన్ కలెక్షన్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నాయని తెలిపారు.కంచి పట్టుచీరలు,ఫ్యాన్సీ చీరలు,డ్రెస్ మెటీరియల్,వెస్ట్రన్ దుస్తులు,బ్రాండెడ్ పురుషుల దుస్తులు,ఎత్నిక్ /సాంప్రదాయ దుస్తులు, పిల్లల దుస్తులు లభిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ బ్రదర్స్ నిర్వహాకులు మాట్లాడుతూ...వినియోగదారులకు ఉన్నత స్థాయి సేవలను అందించడంలో ఆర్ఎస్ బ్రదర్స్ ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని తెలిపారు.అత్తాపూర్‌లో 13వ షోరూమ్‌ను స్థాపించడం ద్వారా కస్టమర్లకు మరింత ఉత్తమమైన వస్త్ర ఎంపికలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు,ఎస్. రాజమౌళి,టీ.ప్రసాదరావు సహా షోరూమ్ నిర్వాహకులు,సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



శారీతో సినీ నటి నిధి అగర్వాల్

## బీఆర్ఎస్ చేసిన మంచి పనులు

# కప్పిపుచ్చే ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి...

కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు.కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని



తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేందర్ రెడ్డి

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నీ కలిసిన యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, మార్చి 5(ప్రభాత ఉదయం) గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు ఎం ఎల్ సి మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నూతన ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్ గిరి లోక్ సభ నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఏఐసిసి సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ పి సి విష్ణునాథ్ , రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు , క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , సునీత మహేందర్ రెడ్డి , కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి , కూన శ్రీశైలం గౌడ్ , సోషల్ మీడియా చైర్మెన్ సామ రామ్మోహన్ రెడ్డి , సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు , యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివచరణ్ రెడ్డి , ఎం రాజి రెడ్డి ,బొంతు రామ్మోహన్, యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి , ఇతర జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఏఐసిసి సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ , మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తో యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి

# రాత్రిపూట తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 5 (ప్రభాత ఉదయం):** రాబోయే రెండు రోజులు తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు వాతావరణశాఖ నిపుణుడు టీ బాలాజీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల, పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలు కాస్త కూల్‌గా మారనున్నాయి. ఆ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు పేర్కొన్నారు. రాత్రితో పాటు తెల్లవారుజామున కూడా టెంపరేచర్లు కూల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వేళ యధావిధిగా ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కొంత వరకు హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు.

# విద్యుత్ అవసరాలకనుగుణంగా మౌలిక సదుపాయాలు



లక్ష్మీగూడలో విద్యుత్ ఫీడర్ ప్రారంభిస్తున్న ఎస్ఈ శ్రీ రామ్ మోహన్



గగన్ పహాడ్‌లో విద్యుత్ ఫీడర్ ప్రారంభిస్తున్న ఎస్ ఇ శ్రీ రామ మోహన్



శాస్త్రిపురం విద్యుత్ సెక్షన్లో ఫీడర్లు ప్రారంభిస్తున్న ఎస్ ఈ శ్రీరామ్ మోహన్

### ఎస్ ఇ డి శ్రీరామ్ మోహన్
### వినియోగదారులు సిబ్బందికి సహకరించాలి
### విద్యుత్తు బిల్లుల బకాయి దారులు వెంటనే చెల్లించండి: డి ఈ రత్నాకర్ రావు


రాజేంద్రనగర్, మార్చి 5(ప్రభాత ఉదయం) వేసవిలో విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ డి శ్రీరామ్ మోహన్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలో గల గగన్ పహాడ్, లక్ష్మి గూడ, శాస్త్రి పురం ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న విద్యుత్తు ఫీడర్ల లోడు ను విభజించి నూతనంగా ఫీడర్లను ఏర్పాటు ను ఆయన డి ఈ రత్నాకర్ రావు, డి ఈ ( కన్స్ట్రక్షన్) చంద్రశేఖర్, డి ఈ (లైన్స్) చంద్రశేఖర్, డి ఈ (ప్రొటెక్షన్) భాస్కర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యుత్తు వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించాలని సంకల్పంతో నిధుల కొరత లేకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్కు కనుగుణంగా ప్రతి సెక్షన్లో విద్యుత్తు ఫీడర్లను నూతనంగా ఏర్పాటు చేసి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చిత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. డి ఈ రత్నాకర్ రావు మాట్లాడుతూ... వినియోగదారులు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలకు అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్న వినియోగదారులు సకాలంలో చెల్లించి సంస్థ కు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గగన్ పహాడ్ సబ్ డివిజన్ ఏ డి ఈ ఈశ్వర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు రవీందర్, ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం

### మండల సిపిఎం కార్యదర్శి జాజాల రుద్రకుమార్

రాజేంద్ర నగర్,మార్చి5(ప్రభాత ఉదయం) ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలులో వైపల్యం చెందిందని సిపిఎం రాజేంద్రనగర్ మండల కమిటీ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ ఆరోపించారు. బుధవారం సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు జిఎం గట్టయ్య అధ్యక్షతన మైలార్దేవ్పల్లి డివిజన్ వెంకటేశ్వర కాలనీ శ్రీరామ్ నగర్ బస్తీర్లలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని పెంచారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అతిథిగా హాజరై బస్తీలలో ఉన్న కాలనీ ప్రజలను తెలంగాణ లో ఏర్పడినటువంటి పథకాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. బస్తీర్లలో ఉన్న సమస్యలు పై ఇంటింటికి సిపిఎం పార్టీ పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రభుత్వం కేవలం కొన్ని ఇండ్లకు గృహజ్యోతి. మరి కొంతమందికి గ్యాస్ సబ్సిడీ మాత్రమే నామమాత్రంగా అమలవుతున్నాయి ఇంకా చాలామంది ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ ,కొత్త రేషన్ కార్డ్స్, మహిళలకు 2500 ప్రతినెల, ఏమాత్రం అమలు కావట్లేదు చాలామంది ఆఫీసుల చుట్టూ మున్సిపల్ జిహెచ్ఎంసి , ఎమ్మార్వో సంబంధించిన అధికారుల చుట్టూ ప్రజలు చెక్కర్లు కొడుతున్నారన్నారు. పనులు పోగొట్టుకొని రోజువారి కార్మికులు , మధ్యతరగతి ప్రజలందరూ ఇబ్బంది పడతారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం మానేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమల ఏవిధంగా చూడాలిలి.. దాంతోపాటు వెంకటేశ్వర కాలనీలో అవసరం ఉన్న చోట రోడ్లు వేయకుండా అవసరం లేని చోట్ల రోడ్డు వేసి ఆ వేసిన సందర్భంలో పలగొట్టిన రోడ్లను సిమెంటు దిమ్మెలను రోడ్డుపైనే వదిలేసి వెళ్లారు సిసి రోడ్ కాంట్రాక్టర్స్ అనేక చోట్ల డ్రైనేజీ పొంగిపొర్లుతా ఉన్నది వెంకటేశ్వర కాలనీ లోపలికి వెళ్లే మెయిన్ రోడ్డు రోడ్డులో వెళ్తున్న బొడ్రాయి ఉన్న కంటే ముందు ఉన్న చౌరస్తా రోజువారి ప్రైవేటు స్కూల్లో మూడు స్కూల్స్ ఉన్నాయి అదే చౌరస్తాలో రోడ్డు నిర్మాణం జరగలేదు దాంతోపాటు ప్రభుత్వ స్కూల్ కానుకొని ఉన్నటువంటి కరెంటు ట్రాన్స్ఫారం చుట్టూ ఫినిషింగ్ ప్రహరీ గోడ ఏమాత్రం కట్టలేరు పిల్లలు రోజువారి స్కూలుకు అదే రూట్ లో వచ్చి పోతా ఉంటారు ఈ మధ్యకాలంలో మనం చూసినట్లయితే కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియాలో డీసీఎం డ్రైవర్ కరెంట్ షాట్ కు గురై చనిపోవడం జరిగింది ట్రాన్స్ఫారం పెన్షన్ లేక మరి బస్తీల్లో అలే గాలికి వదిలేశారు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంటు. కాబట్టి జిహెచ్ఎంసి అధికారులు ఎలక్ట్రిసిటీ అధికారులు సంబంధించిన ప్రభుత్వ అధికారులు బస్తిని పర్యటించి ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలి పర్యటన అధికారులు చేసే సందర్భంలో సిపిఎం పార్టీకి సమాచారం ఇస్తే మేము అక్కడ ఉన్నటువంటి సమస్య వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్లాం లేని పక్షంలో ఆందోళన పోరాటానికి సిద్ధమవుతావని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు మణెమ్మ,జిఎం కుర్మయ్య.ఎన్ జంగయ్య. పిసికే భాస్కర్. సిపిఎం పార్టీ నాయకులు. జిఎం చైతన్య. మొగులయ్య. లక్ష్మణ్ నాయక్. చెన్నయ్య. లక్ష్మణ్. వెంకటస్వామి. తిరుమలేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కిస్మత్‌పూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

బండ్లగూడ, మార్చి 5(ప్రభాత ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. ఈ శిక్షణ పరిధిలోని విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు సరస్వతీ విద్యాపీఠం, భవాని కాలనీ, సిరి ఎంక్లేవ్, శ్రీనివాస ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద్ నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## అనారోగ్య సమస్యలతో మనస్తాపం.. ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి5(ప్రభాత ఉదయం) అనారోగ్య సమస్యలతో డిప్రెషన్‌లోకి వెళ్లిన ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం గద్వాల మండలం పరుమాల గ్రామంలో చోటు చేసుకుంది. గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పరుమల గ్రామానికి చెందిన మసీదు కృష్ణ రెండవ కూతురు మసీదు సుమతి( 30) గత కొంతకాలంగా నరాల బలహీనతతో బాధపడుతుంది. ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నా తరుచూ తలనొప్పి రావడంతో ఆమె మనస్థాపం చెంది బుధవారం మద్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆరు సంవత్సరాల బాలికపై అసభ్యంగా ప్రదర్శించిన వ్యక్తిపై కేసు నమోదు

బుద్వేల్, మార్చి5(ప్రభాత ఉదయం): ఆరు సంవత్సరాల బాలిక పట్ల నలభై సంవత్సరాల వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించడంతో గమనించిన స్థానికులు ఆ వ్యక్తికి దేహశుద్ధి చేశారు. ఈ దాడిలో ఆ వ్యక్తి చెయ్యి విరిగినట్లు తెలిసింది. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాలిక బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశారు.




ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌ను కలిసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటి గార్డులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సెక్యూరిటీ గార్డులను తొలగించకుండ చూడాలి

### ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్‌ను కలసిన సెక్యూరిటీ గార్డులు

బుద్వేల్, మార్చి5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ తో పాటు నగరంలోని కమ్యూనిటీ సైన్స్ కాలేజీ తదితర ప్రాంతాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను అయన నివాసంలో కలిసారు. ఏజెన్సీలు మారిన గడిచిన 25 సంవత్సరాలుగా తామే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో మాలోని 30శాతం మందిని తొలగించి విశ్రాంత ఆర్మీ సిబ్బందిని నియమించాలని వర్శిటీ వర్గాలు అనుకుంటున్నాయని తమకు తెలిసిందన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల తామందరం కలసి వర్శిటీ రిజిస్ట్రార్ ను కలిసి విన్నవించుకోగా ఆయన 30శాతం సిబ్బందిని తొలగిస్తున్నామని చెప్పారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తమ భూములు పోయాయని, చాలి చాలనీ వేతనాలు ఇస్తున్నప్పటికి తాము వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే పలువురు సెక్యూరిటీ గార్డులు మరణించారని, ఆయిన తాము ఎవరిని ఒక్క రూపాయి కూడా అడగలేదన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాన్నే నమ్ముకుని జీవిస్తున్నామన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న వారినెవరిని తొలగించవద్దని, ఆ విదంగా అధికారులతో మాట్లాడాలని సెక్యూరిటీ గార్డులు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ వద్ద ప్రాదేయపడ్డారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ వెంటనే అక్కడినుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య కు ఫోన్ చేశారు. సెక్యూరిటీ గార్డులెవరిని తొలగించవద్దన్నారు. వీళ్లంత నా నియోజకవర్గం కు చెం దిన వారని, వారిని యదాస్థితిలో ఉంచి డ్యూటీ చేయించుకోవాలన్నారు. ఇప్పటి వరకు వారితో ఎలాంటి సమస్యలు రాలేదని గుర్తు చేశారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో 14 కేంద్రాలలో ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు




భవానీ కాలనీలో ఓ కాలేజీ వద్ద పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు వచ్చిన విద్యార్థులు




బుద్వేల్, మార్చి5 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బుధవారం ఇం టర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 14 పరీక్షా కేంద్రాల లో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు జరిగాయి. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 401 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు రాయాల్సి ఉండగా 386 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు. 15 మంది గైరాహాజరు అయ్యారన్నారు. పరీక్షలు ప్రశాంతగా జరిగాయని తెలిపారు.

## రోడ్లు, డ్రైనేజీల గురించి పట్టించుకోరా

### అధికారులను నిలదీసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, మార్చి5 (ప్రభాత ఉదయం) మైలార్దేవుపల్లి డివిజన్ బుద్వేల్ శ్రీరాం నగర్ బస్తీలో రోడ్లు అధ్వాన్నంగా ఉండటం, డ్రైనేజీ కాలువలు పారుతుండటంపై స్థానిక కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జలమండలి మేనేజర్ రేణుక, సూపర్వైజర్ వినయ్, జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మా మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ లతో కలసి ఆయన శ్రీరాంనగర్ బస్తీలో పర్యటించారు. రోడ్లు ఇలానే ఉంటాయా.. అని ప్రశ్నించారు. డ్రైనేజీ కాలువలు రోడ్లపైన పారుతుంటే పట్టించుకోరా అని నిలదీశారు. ప్రధాన రోడ్లపై మట్టికుప్పలు పేరుకుపోయి ఉంటే ఏం చేస్తున్నారని జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నించారు. డ్రైనేజీ మరమ్మత్తు పనులు చేపట్టి, రోడ్లపై ఉన్న గుం తలను పూడ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జోగి రవి, శ్రీకాంత్ రెడ్డి , ప్రభుదాస్, మజహార్. పురుషోత్తం, రాకేశ్, పాండు యాదవ్, ఎ.శంకర్, మాలతి, ప్రసాద్, సిద్దప్ప, రాజు, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు ఇలా ఉంటే ఎలా... అని అధికారులను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



ఎడ్లకాడి సూర్యం, దాసరి రమేష్, మంగలారం శ్రీనివాస్ లు

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులుగా ఎడ్లకాడి సూర్యం

బుద్వేల్, మార్చి5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ బాబు జగ్జీవన్ రాం , డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ - 2025 సంవత్సరానికి అధ్యక్షులుగా ప్రేమావతిపేట్ కు చెందిన ఎడ్లకాడి సూర్యం నియమితులైనారు. ప్రధాన కార్యదర్శిగా శివరాంపల్లికి చెందిన విశ్రాంత ఎస్ఐ దాసరి రమేశ్, కోశాధికారిగా రాజేంద్రనగర్ కు చెందిన మంగలారం శ్రీనివాస్ లు నియమితులైనారు. మంగళవారం రాత్రి ఉప్పర్ పల్లి లో జరిగిన సమావేశంలో దళిత నాయకులు వనం నర్సింహ్మా మాదిగ, కె.ఎస్ దయానంద్. పలుగుచెరువు మహేశ్, పి.జీవన్ దాస్ , పోతురాజు యాదయ్య, పచ్చ నర్సింగ్రావు ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ సభ్యులు ఏప్రిల్ లో జరుగనున్న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం. భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించాల్సి ఉంటుంది. నూతనంగా ఎంపికైన ఎడ్లకాడి సూర్యం, దాసరి రమేశ్, మంగలారం శ్రీనివాస్ లను దళిత సంఘాల నాయకులు అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

## గంజాయి విక్రయాలు చేస్తున్న ఇద్దరు అరెస్ట్

బుద్వేల్, మార్చి5(ప్రభాత ఉదయం): గంజాయి విక్రయిస్తున్న బీహార్ కు చెందిన ఇద్దరు వ్యకు లను ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి 2. 3 కిలోల గం జాయిని, రెండు సెల్ఫోన్లు, వేయింగ్ మిషన్ లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఉప్పర్ పల్లి శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఉన్నతాధికారులు పి.దశరథ, క్రిష్ణప్రియ అదేశాలతో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శ్రీకాంతరెడ్డిల నేతృత్వంలో ఆరాంఘర్ బృందావన్ హెూటల్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న గజానంద్ లాల్ అలియాస్ గజేందర్, ప్రదీప్ కుమార్ లను పట్టుకున్నట్లు తెలిపారు. గజానం ద్ లాల్ బొంగులూరు వద్ద ఉన్న రైస్ మిల్ లో పనిచేస్తాడని, ఆ డబ్బులు సరిపోకపోవడంతో ఒరిస్సా నుంచి కిలో 10వేలకు గంజాయిని కొని దానిని నగరంలో ప్రదీప్ కుమార్ ద్వారా ఐదు గ్రాముల చొప్పున ప్యాకెట్లు తయారు చేయించి ప్యాకెట్ కు రూ.200లు వసూలు చేస్తున్నాడన్నారు. ఇలా ఒడిస్సాలో కిలో 10వేలకు కొన్న గంజాయిని నగరంలో రూ.30 నుంచి రూ.40వేలు వచ్చేటట్లు విక్రయిస్తున్నారని తెలిపారు.

# రాజకీయ అధికారం కోసం ముదిరాజులు పోరాటం చేయాలి





**మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి.**

**ముదిరాజులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలి:కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్.**

శంషాబాద్, మార్చ్ 5 (ప్రభాత ఉదయం): రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులు రాజకీయ అధికారం కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి పిలుపునిచ్చారు. తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో జరిగిన ముదిరాజ్ కృతజ్ఞతా సభ కు వాకాటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతంగా తీసుకున్న కుల గణన వలన బీసీలకు ఎస్సీ, ఎస్టీలకు తగిన గుర్తింపు లభించిందని. భవిష్యత్తులో వారికి విద్య ఉద్యోగాలలో సముచిత స్థానం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. తాను సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ఎదిగానని సమాజంలో అత్యధికంగా ఉన్న ముదిరాజులు పట్టు వదలకుండా సంఘటితంగా అంచలంచలుగా ఎదగడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ముదిరాజులు అన్ని రంగాలలో ఎదగడానికి ప్రభుత్వం సహకరిస్తుందని దీనికోసం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి చర్చలు జరిపేందుకు తగిన ఏర్పాట్లు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముదిరాజులకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి. బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్... ముదిరాజులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డైనమిక్ లీడర్ అని కిందిస్థాయి నుండి అంచలంచలుగా ఎదిగి పైకి వచ్చిన ఆయన ప్రజలకు మేలు జరిగేందుకు తగిన నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన కులగనన కార్యక్రమం ద్వారా ముదిరాజులకు ఎంతో సముచిత స్థానం లభించింది అని అన్నారు. ముదిరాజులకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు రెండు ఎమ్మెల్సీలు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. జనాభా ప్రతిపాదికన ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నీలం మధు. అందే బాబయ్య. వెంకటేశం. మేకల వెంకటేష్ ముదిరాజ్. బొబ్బిలి కిష్టయ్య. సిద్ధులు. సిద్దేశ్వర ముదిరాజ్. చిలుక మరి మహేందర్. మెరుగు సురేష్. శేఖర్ ముదిరాజ్. కనకమామిడి కృష్ణ ముదిరాజ్. నీరటి మహేష్. తీగల శివ కుమార్. ఆనంద్. తీగల సాయి తదితరులు పాల్గొన్నారు . ముదిరాజ్ కార్పొరేషన్ మొట్టమొదటి చైర్మన్గా నియమితులైన బుర్ర జ్ఞానేశ్వర్ ను ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు బుర్ర జ్ఞానేశ్వర్ శాలువాలతో సన్మానించారు.

# టమాటాలో నూతన వంగడాల రూపకల్పనపై అంతర్జాతీయ వర్క్ షాప్



డాక్టర్ ఆసఫ్ ఐబీసీజ్ కు మెమోంటో బహుకరిస్తున్న డాక్టర్ దండ రాజి రెడ్డి..



టమాటా పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు..



సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు

రాజేంద్రనగర్,మార్చి5 (ప్రభాత ఉదయం) పర్యావరణ మార్పులు,వైరస్ తెగుళ్లు,చీడపీడలను తట్టుకునే గుణంతో పాటు అధిక దిగుబడి, నాణ్యతనిచ్చే నూతన టమాట రకాల రూపకల్పన పై శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా హైదరాబాదులో అంతర్జాతీయ వర్క్ షాప్ నిర్వహించారు.అధిక దిగుబడిని ఇవ్వడంతో పాటు పరిశ్రమలకు అనుగుణంగా ఉండే ప్రాసెసింగ్ టమాటా హైబ్రిడ్ రకాలు రూపొందించినట్లయితే ఎగుమతికి అవకాశాలు పెరుగుతాయని,తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని అంతర్జాతీయ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.వేసవికాలంలో టమాటాని ఎక్కువగా నష్టపరిచే సూది పురుగును తట్టుకోవడంతోపాటు ఎల్లో లీఫ్ కర్ల్ వైరస్ తెగులు అలాగే 42 డిగ్రీలను మించి ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ మంచి దిగుబడి ఇచ్చే రకాలను రైతులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు.ఇటువంటి నూతన రకాల అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రంలో అలాగే దేశంలో సైతం టమాటో కొరతను కచ్చితంగా తగ్గించవచ్చని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ఉత్పాదకత సాధించాలంటే కేవలం హైబ్రిడ్లే శరణ్యమని ఆయన తెలిపారు. ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్పీడ్ బ్రీడింగ్,బయోటెక్నాలజీ,సంకర రకాల అభివృద్ధిపై పరిశోధనలు ముమ్మరం చేస్తున్నామని ఈ సందర్భంగా అంతర్జాతీయ సదస్సులో వివరించారు. వచ్చే రెండు సంవత్సరాల లోపే టమాటా హైబ్రీ రకాలు రైతులకు అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.వైరస్ ను తెగుళ్లను అలాగే అధిక వేడిని తట్టుకునేందుకు అవసరమైన ఇప్పటికే జన్యులను ఆవిష్కరించి,టమాటా రకాల్లో జొప్పించామని వాటిని త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా టమాటా రైతులకు అందుబాటులో తీసుకొస్తామని తైవాన్ దేశంలోని అంతర్జాతీయ కూరగాయల పరిశోధన కేంద్రం టమోటా బ్రీడింగ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ అసఫ్ ఐబిసీజ్ తెలిపారు. అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ టమాటో అభివృద్ధిపై కీలక ఉపన్యాసం చేసిన ఆయన పలు నూతన ఆవిష్కరణలపై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో టమాట సాగు చేస్తున్న రైతులు వైరస్ తెగుళ్లు,టమాటో సూది పురుగు అలాగే ఆకుమాడు తెగులు సమస్యలతో దిగుబడి నాణ్యతను కోల్పోతున్నారని,వాటిని తట్టుకునే రకాలు ప్రపంచ కూరగాయల పరిశోధన సంస్థ దగ్గర ఉన్నాయని, వాటిని రైతులకు త్వరలోనే అందజేస్తామని ఆయన అన్నారు.ప్రపంచవ్యాప్తంగా కూరగాయలపై సాగుతున్న వివిధ దేశాల పరిశోధన ఫలితాలను శాస్త్రవేత్తలకు ఈ సదస్సులో వివరించారు. అనంతరం హైదరాబాద్ పరిసరాల్లోని శంషాబాద్ తో సహా వివిధ మండలాల్లో సాగులో టమాట రకాలను పరిశీలించి రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.తెలంగాణ రాష్ట్రానికి,అలాగే భారతదేశానికి లాభసాటి సాగులో కావాల్సిన టమాటా వంగడాలు అలాగే ఇప్పటివరకు సాధించిన పరిశోధన ఫలితాలను కాన్ఫరెన్స్ జనరల్ సెక్రెటరీ, వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పిడిగం సైదయ్య ఈ అంతర్జాతీయ వర్క్ షాప్ లో ప్రజెంట్ చేశారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ రాజశేఖర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, అంతర్జాతీయ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసన్, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్,మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య,ప్రపంచ కూరగాయల కేంద్రం సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ వై. శ్రీనివాస్ రెడ్డి,యూనివర్సిటీ శాస్త్రవేత్తలు,ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# మిల్లెట్ మేళా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి

బుద్వేల్, మార్చి5 (ప్రభాత ఉదయం) : ఐక్యంగా సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరు పనిచేస్తే ఎంతటి పనినైన సులభంగా చేయవచ్చని జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి అన్నారు. మంగళ, బుధ వారాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన చిరుధాన్యాలు పండించే ఎస్సీ ఎస్టీ రైతులకు రాజేంద్రనగర్ లో నిర్వహించిన అవగాహన సదస్సులు, జాతీయ చిరుధాన్యాల మేళా, ఇండస్ట్రీ మీట్ ను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమె బుధవారం ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, సిబ్బందితో కలసి భోజనాలు చేశారు. చిరుధాన్యాల మేళ, ఇండస్ట్రీ మీట్ కు వచ్చిన రెండు వేల మంది రైతులకు వసతి, భోజన సౌకర్యాలను కల్పించడం లో కష్టపడి పనిచేసిన అన్ని విభాగాల అధికారులు, సిబ్బందిని పేరు పేరున ఆమె అభినందించారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.



అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్న ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి



రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్



# మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్ మార్చి 5 (ప్రభాత ఉదయం) కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపునగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు సొంత నిధుల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి రూ.24,50,000 మంజూరు చేయించి బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిర్మాణ పనులన్ను ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య, ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 5(ప్రభాత ఉదయం)జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. తొలిరోజు విద్యార్థులకు ద్వితీయ భాష పేపర్-1 జరిగింది. 4,080 మంది హాజరు కాగా 155 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించేది లేదన్న నిబంధనను ఈసారి తొలగించారు. ఐదు నిమిషాలు అలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. చాలా మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకున్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే అధికారులు లోపలికి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు 144 సెక్షన్‌ను అమలు చేశారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు కేంద్రాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు తమ ఇష్టదైవాల ఆలయాల్లో ఉదయాన్నే పూజలు చేశారు.



# ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో దర్జాగ వెలుస్తున్న డబ్బాలు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి 5 (ప్రభాత ఉదయం) జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణంలో నిత్యం పెరుగుతున్న రద్దీకి సరిపడే రహదారులు లేకపోవటం... ఉన్న రహదారులను, రోడ్డు పక్క ఖాళీ స్థలాలను దర్జాగా ఆక్రమించుకోవటంతో రహదారుల పై రాకపోకలు సాగించాలంటే ప్రయాణికులు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. గద్వాల పట్టణంలో ప్రధాన రహదారి వెంట ఖాళీ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. రోడ్డు వెంట ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు అక్రమార్కులు అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో వాటిని ఆక్రమించి రాత్రి రాత్రికే డబ్బాలు ఏర్పాటు చేసి యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మరి కొందరు డబ్బాలు ఏర్పాటు చేసి కిరాయికి ఇస్తున్నారు. వీటిని అడ్డుకోవాల్సిన గద్వాల పురపాలిక శాఖ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో పట్టణంలో ఇలాంటి ఆక్రమణలు ఎన్నో జరిగాయి. తాజాగా కృష్ణవేణి చౌరస్తా నుంచి భీంనగర్ రోడ్డుకు ఒకవైపు యథేచ్ఛగా డబ్బాలు వెలుస్తున్నాయి. సుమారు పదికి పైగ డబ్బాలు వేసుకుని వ్యాపారాలు చేస్తున్నారు. వీటిలో రొట్టెలు, మెకానిక్, బజ్జీలు, ఇతర షాపులున్నాయి. ఈ ఖాళీ స్థలంలో డ్రైనేజి కాలువ ఉంది. మురుగు పోవడానికి ఆ కాలువ ఎంతో ఉపయోగపడుతుంది. కాలువను అక్రమించుకుని డబ్బాలు ఏర్పాటు చేయడంతో వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైనే పారుతోంది. ప్రభుత్వ ఖాళీ స్థలాలను అక్రమించుకుని డబ్బాలు ఏర్పాటు చేస్తున్నారని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, ఫిర్యాదు చేసిన వారిపై అక్రమార్కులు వాగ్వివాదానికి దిగుతున్నారు. కాగ ఖాళీ స్థలాలో డబ్బాలు ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు అధికారులకు మాముళ్లు ఇచ్చామని బహిరంగానే చెప్పుకోవడం కొసమెరుపు.

**కఠిన చర్యలు తీసుకుంటాం: దశరథం, గద్వాల మున్సిపల్ కమీషనర్**

ఫుట్ పాత్ లు, ఖాళీ స్థలాలు ఆక్రమించుకుని రేకుల డబ్బాలు, గుడిసెలు ఏర్పాటు చేసిన ఎలాంటి నిర్మాణాలు జరిపిన జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608